# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 21 జనవరి 2024 : పేజీలు 8


## జలమండలి ఎండీ ఆకస్మిక తనిఖీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): సీఎం క్యాంపు ఆఫీసు, దాని పరిసర ప్రాంతాలకు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చడానికి చేపట్టిన పనులను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని వారు చెప్పడంతో.. ఎండీ సంతృాఎప్తి చెందారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సూచించారు. జలమండలి చేపట్టే మరమ్మతులు, మ్యాన్ హోల్ నిర్మాణం, పైపు లైన్ విస్తరణ పనులు పూర్తయిన వెంటనే.. రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ - 1 అజ్మీరా కృాఎష్ణ, సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టు వస్త్రాలు

### ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టువస్త్రాలను సమర్పించడం చాలా సంతోషదాయకమని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్ నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అయోధ్య రాముడికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాలను మగ్గంపై తయారీని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే తలసానికి స్వాగతం పలికారు. వస్త్రాలను ఈ నెల 29 వ తేదీన అయోధ్యకు తీసుకెళ్ళి సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, ఆలయ ఈఓ బాల్ రాజు, బిఆర్ఎస్ నాయకులు కొలను బాల్ రెడ్డి, పి. శేఖర్, పుష్పలత, పద్మశాలి సంఘం ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే ఇరబత్తిని అనిల్ కుమార్, జయరాజ్, బొమ్మెర్ల సతీష్, కేదార్, రాఘవేంద్ర, భువనేశ్వరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజు కృతజ్ఞత యాత్ర

**యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే 85,576 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కృాఎతజ్ఞతగా 9వ రోజు కృాఎతజ్ఞత యాత్రలో భాగంగా శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ పరిధిలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ పార్కులో ఏర్పాటు చేసిన కృాఎతజ్ఞత యాత్ర సమావేశంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ తో కలిసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృాఎద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా మేయర్, కార్పొరేటర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపునకు కృాఎషి చేసిన ప్రజాప్రతినిధులకు, కార్పొరేషన్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పులు జరుగకుండా నిర్వహించాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓటర్ల నమోదు ప్రక్రియలో ఏలాంటి తప్పులు జరుగకుండా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఏ.సి.గాడ్స్‌లోని హోలి మేరి పాఠశా లలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న పోలింగ్ బూత్‌స్థాయి అధికారిని ,సూపర్‌వైజర్లను ఓటర్ల నమోదు ప్రక్రియ ఏలా జరుగుతుందోనని అడిగితెలుసుకున్నారు. ఏ.ఎస్.డి. లిస్టులోని ఓటర్లు ఇప్పుడు తయారు చేసే లిస్టులో నమోదు కాకుండా జాగ్రత్తగా చూడాలని వారికి ఆయన సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయవల్సిందిగా వారికి సూచించారు.

సూర్య



# జోరుగా కొనసాగుతున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కృతజ్ఞత యాత్ర





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నందు 9వ రోజు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కృతజ్ఞత యాత్ర జోరుగా కొనసాగుతోంది. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద కృతజ్ఞత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి గుర్తుంచుకొని, తర్వాత ఐదేళ్లలో చేపట్టే అభివృద్ధిని ఆశించి మీలో ఒకడిగా, మీ ప్రజా ప్రతినిధిగా నన్ను ఎన్నుకొని ఇంతటి అఖండ విజయాన్ని అందించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టానన్నారు. మీ ఓటుతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయ కులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధు లు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధ్యక్షతన సమీక్ష సమావేశం



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 – గాజులరా మారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరల్లో చిత్తారమ్మ దేవి జాతర కూడా ఒకటని, ఈ జాతరలో అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అంతకముందు చిత్తారమ్మ జాతరపై సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, బాలానగర్ డిసిపి ఎస్.శ్రీనివాసులు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, రషీద్ బేగ్, జగద్గిరి గుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు సహకారం అవసరం

## అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మజాకుమారి

చార్మినార్, మేజర్ న్యూస్: విద్యార్థుల భవిష్యత్తున తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఎస్.వి.నగర్ పురానాపూల్ లోని అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజాకుమారి అన్నారు.శనివారం నాడు పాఠశాల ప్రాంగణంలో టీచర్స్ మరియు పేరెంట్స్ సమావేశం జరిగింది.విద్యార్థులకు క్రమశిక్షణ పాఠశాల విద్య అభ్యసించేటప్పుడు అలవడాలని అన్నారు పదవతరగతి పరీక్షలు జరిగే వరకు టీ.వి లకు, సినిమాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు పండితులు డాక్టర్ ఎస్.విజయభాస్కర్, ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, అశోక్ బాబు, సుచరిత,బబిత, కౌసర్ ఫాతిమా,పి.ఇ.టి.ఎన్.శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ గురించి తెలిపారు.




# దశలవారీగా సమస్యలన్నిటికీ శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మంచి డ్రామా ఉన్న కథాంశంతో 'భానుతేజం' బాలల నవల...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : యం. బాల గంగాధరయ్య ఉమ్మడి ఏపీలో స్త్రీ శిశుసంక్షేమ శాఖలో 23సంవత్సరాలు పని చేసారు. 2001 లో పదవీవిరమణ అనంతరం సాహి త్యం వైపు నడిచారు. 2017 నుండి ఇప్పటి వరకు 40 పుస్తకాలను రచించారు..భానుతేజం 116 పేజీల నవల.బాలసాహిత్యం గా చెప్పవచ్చు. ఓ బాలుడు కన్న కలే ఇతివృత్తంగా ఈ నవల సాగింది. చంద్రయాన్, సూర్యయాన్, ఇస్రో ప్రయోగాల విజయవంతం కావడం, అయోధ్య రామమందిర సందర్భం.. స్ఫూర్తిగా ఈ నవల ఉన్నది.మన పురాణాల్లో సామాన్యుల లాజిక్‌కు అందని పలు ప్రశ్నలను, మహిమలను ఓ బాలుడు సందేహరూపంలో సత్యాన్వేషణ చేయడం, పురాణాల ఆధారంగా త ర్కించడం పలు మలుపులతో డ్రామా సాగుతుంది.సరదాగా ఉంటుంది ఈ నవల.ఓ బాలుడు హనుమంతుడిలా సూర్యునిపై ప్రేమతో ఆయన కక్ష్యలోకి వెళ్ళడం కాలికి మహిమగల ఆకుపసరురాసుకుని అంతరిక్షంలోకి దూసుకువెళ్ళడం మంచి బాలల నవలగా తయారయ్యింది.ఆధ్యాత్మికసంపదకు సైన్స్‌పరిమళం ఈ నవలగా తయారయ్యింది.

# నేడు విద్యుత్తుకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా అలీప్ ఇండస్ట్రియల్ ఏరియాలో నేడు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ప్రజలు సహకరించాలని ప్రగతినగర్ విద్యుత్ శాఖ అధికారి ఏఈ విజ్ఞప్తి చేశారు.

# 85వ అవార్డ్ అందుకున్న రాగరంజని



85వ అవార్డ్ అందుకున్నారు రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగరంజని. కళా నిలయం సంస్థ సురేందర్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది.సినీ నటుడు తనికెళ్ళ భరణి చేతులమీదుగా రాగ రంజని ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. –ముషీరాబాద్ మేజర్ న్యూస్




చర్లపల్లి డివిజన్ అంగన్వాడీ సిబ్బంది తో శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ లోని గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అందుతున్న పోషకాహారాల గురించి,చిన్నారుల టీకాల గురించి అడిగి తెలుసుకున్నారు.క్రమం తప్పకుండా పరీక్షలు చేసి,మందులు అందజేయాలని అంగన్వాడీ ల కు కార్పొరేటర్ సూచించారు..



కాప్రా,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను శనివారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగాకలిశారు.. ఈ కార్యక్రమంలో సాయి జైను శేఖర్, పంగ మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

# డైరెక్ట్ ఇంగ్లీష్ శిక్షణా కేంద్రం ప్రారంభం

**• ఇది 120 ఏళ్ల చరిత్ర గల లింగువాఫోన్ గ్రూప్ • భాషా శిక్షణలో ప్రపంచంలోనే అగ్రగామి**

**• భారత్‌లో రెండోది, దక్షిణాదిలో మొదటిది • హైదరాబాద్‌లో కార్యకలాపాలు షురూ**





హైదరాబాద్, జనవరి 20, 2024: ఆంగ్ల భాషా శిక్షణలో ప్రసిద్ధి చెందిన 'డైరెక్ట్ ఇంగ్లీష్' శిక్షణా కేంద్రాన్ని కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అకడమిక్ కౌన్సిల్ చైర్మన్, సెయింట్ జోసెఫ్ కళాశాల ప్రిన్సిపాల్ రెవ ఆంథోని సగయరాజా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్ట్ ఇంగ్లీష్ శిక్షణా సంస్థ ఎంతో ప్రసిద్ధ చెందినదన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డైరెక్ట్ ఇంగ్లీష్ మేనేజింగ్ డైరెక్టర్ (ఇండియా) సోన్యా చౌదరి మాట్లాడుతూ ఇది యూకే ఆధారిత ప్రపంచ నెంబర్ వన్ ఇంగ్లీష్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ అన్నారు. ఇది 120 సంవత్సరాలుగా 20 పైగా దేశాలలో లక్షా డెబ్బై ఐదు వేల మంది విద్యార్థులకు (ఆఫ్‌లైన్, ఆన్‌లైన్) శిక్షణ ఇచ్చిందన్నారు. ఇది దక్షిణ భారతదేశంలో మొదటి కేంద్రం, భారతదేశంలో రెండో కేంద్రం అన్నారు. ఇంగ్లీషు భాష నేర్చుకోవడంలో పెద్దలు, పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. చాలా మంది జీవితాలను సుసంపన్నం చేసిన ఈ డైరెక్ట్ ఇంగ్లీష్ ను లూయిస్ అలెగ్జాండర్ స్థాపించారన్నారు. లింగువాఫోన్ గ్రూప్ కిందకు వచ్చే ఈ శిక్షణా సంస్థ 1901లో ఏర్పాటైందన్నారు. డైరెక్ట్ ఇంగ్లీష్ అందించే కోర్సులు కమ్యూనికేషన్ స్కిల్స్, గ్లోబల్ ఎరేనాలో రాణించడానికి అవసరమైన విశ్వాసం కలిగిన వ్యక్తులను శక్తివంతం చేయడానికి రూపొందించబడ్డాయని తెలిపారు. టైలర్ మేడ్ కోర్సులు అకడమిక్ ఎక్సలెన్స్ లక్ష్యంగా ఉన్న విద్యార్థులతో పాటు వృత్తిపరమైన ఎదుగుదల, కమ్యూనికేషన్ పట్ల మక్కువ ఉన్న వారికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి డైరెక్ట్ ఇంగ్లీషు తన నిబద్ధతను చాటుతుందన్నారు. తెలివైన నిపుణులు, ఆంగ్ల భాషపై ఆసక్తి కలిగి ప్రపంచ యవనికపై రాణించాలని అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డైరెక్ట్ ఇంగ్లీషు 75 ప్రఖ్యాత ప్రపంచ సంస్థలతో సహా ప్రపంచవ్యాప్తంగా పాఠశాలల్లోని అనేక మంది అభ్యాసకులపై సానుకూల ప్రభావం చూపుతు ఒదన్నారు. ప్రతి ఏడాది వెయ్యికి పైగా ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు, నిపుణులకు భాషా నైపుణ్యాలలో శిక్షణ ఇస్తుందన్నారు. ఈ ఇనిస్టిట్యూట్ అందించే ప్రోగ్రామ్‌లు లూయిస్ అలెగ్జాండర్ వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భాషా నిపుణులు, భాషా అధ్యాపకులచే అభివృద్ధి చేసినవన్నారు. ఈ ప్రోగ్రామ్ అత్యాధునిక సాంకేతికత,బోధనా పద్ధతులతో కలిసి ఉంటుం దన్నారు. కోర్సులు వ్యక్తిగత అభ్యాస శైలికి అనుగుణంగా ఉంటాయన్నారు. దీంతో ప్రతి విద్యార్థి సొంతంగా ముందుకు వెళ్తారని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ భాషా సముపార్జన తాలూకా అన్ని అంశాలను కవర్ చేస్తుందన్నారు. వ్యాకరణం, పదజాలంతో పాటు ఆచరణాత్మక సంభాషణ నైపుణ్యాల వరకు ఉంటాయన్నారు. అత్యాధునిక మల్టీమీడియా వనరులు విద్యార్థులకు అభ్యాస అనుభవాలలో నిమగ్నమవ్వడానికి సహాయపడతాయని చెప్పారు. ఇంటరాక్టివ్ పాఠాలు, భాషా గేమ్‌లు, వాస్తవ ప్రపంచ ప్రక్రియలను ప్రభావవంతంగా చేస్తాయని తెలిపారు. భాషా ప్రావీణ్యం కోసం వారి ప్రయాణంలో అడుగడుగునా విద్యార్థులకు మార్గనిర్దేశం చేసేందుకు డైరెక్ట్ ఇంగ్లీషులో అనుభవజ్ఞులైన భాషా బోధకులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మాధవి,గ్లోబల్ ఎడ్జ్, ఐఐహెచ్ఎం ప్రిన్సిపాల్ పార్ ఎక్సలెన్స్ అవార్డు విజేత, ఆథరింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు ఎం షెర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికే బట్టను పరిచయం చేసిన గొప్ప కుటుంబం పద్మశాలీయులది

**ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన**

**పద్మశాలీల చేనేత కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రతి పద్మశాలిని కలిసి చైతన్యం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకార మరియు నూతన 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ మరియు దివంగత రామ శ్రీనివాస్ ఘనమైన నివాళులు అర్పించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ స్థాపించిన రాజమొహల్లా పద్మశాలి భవన్ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్త కార్యాచరణ ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ముందుకు వెళ్లాలని పిలువునిచ్చారు. నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ప్రతి పద్మశాలిని చైతన్యవంతం చేయాలని కోరారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా పదవికి రాజీనామా చేసిన బహుజన బిడ్డ బాపూజీ 1941 సంవత్సరంలో చేనేత సహకార సంఘాల వ్యవస్థను పటిష్ట పరచారు,బాపూజీ ఆశయ సాధనకోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్ర దించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలి పారు. సంఘటితంగా పద్మశాలీలు అందరూ కద లాలని పిలువునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కార్య వర్గం అధ్యక్షులు గంజి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వజ్రపసాద్,గౌరవ అధ్యక్షులు మెరువ సత్యనారాయణ,కోశాధికారి చెన్న రాము , ఉపా. ధ్యక్షులు గడ్డం వెంకటేష్,పాలాది ప్రభాకర్,సిలివేరు మహేష్,కుకుడాల ఆంజనే యులు,శ్రీదేవి వైద్య, ముఖ్య సలహాదారులు బొల్లి కృష్ణహరి,పండాల నరసింహులు, సలహాదా రులు, చింతకింది విటల్, మోత్కూర్ విజయలక్ష్మి,న్యాయ సలహాదారులు అనిల్ వైద్య,ఆర్థిక సలహాదారులు గంజి సాయికృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్,పులిజాల శివప్రసాద్,ఆడెపు మల్లేష్,గంజి అనురాధ,సాంస్కృతిక నిర్వాహకులు తిరుమల రఘురామ్,పచ్రార కార్యదర్శి,గడ్డం సురేష్,గద్దె జ్యోతి,తాటి విజయలక్ష్మి కార్యదర్శి కరుణాతం మునిందర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నేపల్లి సాంబశివరావు,గోపాల్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# అలరించిన సెయింట్ జోసెఫ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కింగ్ కోటి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. 14వ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ' మిలాన్ 2024 ' పేరిట కళాశాల యాజమాన్యం వేడుకగా నిర్వహించింది. ఈ సమ్మేళనానికి కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఆంటోనీ సగైరాజా అధ్యక్షత వహించి అతిథులను వేదిక మీదికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన ప్రార్ధనాగీతం దానికి అనుబంధంగా సాగిన విద్యార్థుల నృత్యాలుతో సభా కార్యక్రమం ప్రారంభం చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథి రెవరెండ్ ఫాదర్ డాక్టర్ వి కే స్వామి మాట్లాడుతూ... కళాశాల అభివృద్ధిలో, పేరు ప్రఖ్యాతలు ఖండాంతరాలకు వ్యాపించడంలో పూర్వ విద్యార్థుల కృషి మరిచిపోలేనిదని కొనియాడారు. గౌరవ అతిథి స్కిప్పి సీఈవో, మిస్టర్ రవి కాబ్రా మరియు డెల్టాయిడ్ మేనేజర్, మిస్టర్ దయానా ఆంటోనీ తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు కళాశాలతో తమకున్న అనుబంధాన్ని, అధ్యాపకులతో పెనవేసుకుపోయిన , పంచుకున్న జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని ఆనందించారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సమ్మెలనం ఆద్యంతం, ఆనందమయంగా సాగింది. చివరగా విద్యార్థులు, అతిథులు జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఫీడర్ల రిపేర్ వల్ల విద్యుత్ అంతరాయం**

**వినియోగదారులు అధికారులకు సహకరించాలి**

**ట్రాన్స్కో ఏ ఈ, బి శ్రీనివాస్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: నిరంతరం నాణ్యమైన విద్యుత్తు ను అందించడం కోసం గత కొన్ని రోజులుగా విడతల వారీగా వివిధ ప్రాంతాలలో సబ్ స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా చెట్ల కొమ్మలను కత్తిరించడం తీగలను సరి చేయడం జరుగుతుందని అందువల్ల విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతోందని దమ్మాయిగూడా అసిస్టెంట్ ఇంజనీర్ బి శ్రీనివాస్ తెలియచేశారు. ఇందులో భాగంగా రేపు 21/01/2024 ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ ఆపివేయబడిందని తెలియ జేశారు. 33/11కేవి సాకేత్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవి బ్యాంక్ కాలనీ ఫీడర్.

**ప్రభావిత ప్రాంతాలు...** దమ్మాయిగూడ ప్రధాన రహదారి, రాజిరెడ్డి నగర్, లక్ష్మి నగర్ పొడిగింపు, బాల్రెడ్డి పిఎస్ రావు నగర్ ఉంటాయని తెలిపారు. 33/11 కె.వి సాకేత్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కె.వి జవహర్ నగర్ ఫీడర్ టైమింగ్ 2.30 మధ్యాహ్నం నుండి 4.30 వరకు కింది కాలనీల్లో విద్యుత్ ఆపివేయడం జరుగుతుందనీ ఏ ఈ బి. శ్రీనివాస్ తెలిపారు. జవహర్ నగర్, అంబేద్కర్ నగర్, బీజేఆర్ నగర్, గబ్బిలాల్పేట, చెన్నాపురం ఎక్స్రోడ్, జవహర్ నగర్ ప్రధాన రహదారి, డోనాల్డ్ తోట సిక్కిలోని బావి. కావున ప్రజలు సంబంధిత అధికారులకు సహకరించాలని ట్రాన్స్కో బీ. శ్రీనివాస్ కోరారు.

# సంక్రాంతి నాట్య సుందరి..రాగ రంజని



ముషీరాబాద్ మేజర్ న్యూస్ – కళా నిలయం సంస్థ సంక్రాంతిని పురస్కరిం చుకుని సంక్రాంతి నాట్య సుందరి శీర్షికన నాట్య వేడుక నిర్వహించింది.నాట్య గురువు రాగ రంజని తన సంప్ర దాయ నాట్య ప్రదర్శనతో అలరిం చింది.ప్రముఖ చిత్ర కారుడు బాపు 90వ జయంతి నీ సంస్థ నిర్వహిం చింది.రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రాగ రంజని. ఆమె మధురమైన సినీగీతాలు పాడుతుం ది.నాట్య గురువుగా రాగరంజని బాలలకు నాట్యం సంగీతం నేర్పుతున్నారు. ఇప్పటివ రకు రాగ రంజని 85కు పైగా పురస్కారాలను అందు కున్నారు.తన ప్రతిభను గుర్తించి సత్కారాలు చేస్తూ.అవార్డులు ఇస్తున్న సంస్థ లను స్ఫూర్తిగా తీసుకోవడం జరుగుతుందని రాగ రంజని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రకృతి ప్రేమికులకు మలేషియా ఇంటర్నేషనల్ అవార్డ్స్ - 2024



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :

ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు జీవనది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి ప్రేమికులకు మలేషియాలో ఇంటర్నేషనల్ అవార్డ్స్ – 2024ను పవిత్ర పుష్కర అవార్డ్స్ పేరిట అందిస్తున్నామని జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటి లక్ష్మీ దుర్గ, జ్యోతిబాయ్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంటర్నేషనల్ అవార్డ్స్ ట్రెజరర్ బెల్లం మాధవి పేర్కొన్నారు ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహచర సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈనెల 28వ తేదీన మలేషియా దేశంలో సమాజ సేవకులు, ప్రకృతి ప్రేమికులు , ఎన్జీవోస్ వంటి వివిధ రంగాల్లో సేవలు అందించిన మహనీయులకు అవార్డ్స్ ను అందిస్తున్నామని తెలిపారు. భారత దేశంలోని నదుల పేరు మీదుగా అవార్డును ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా సమాజ సేవ చేసిన వారికి ఈ అవార్డ్స్ అందజేస్తున్నామని అన్నారు. తమ జీవనది సంస్థ గత ఆరు సంవత్సరాలుగా ప్రకృతిని, నదులను కాపాడాలని స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు .పుష్కరాల సమయాల్లో ప్లాస్టిక్ వస్తువులు ఇతర వ్యర్థ పదార్థాలను నదుల నుంచి తొలగిస్తూ తమవంతుగా నీటిని శుభ్రం చేస్తున్నామని అన్నారు. త్వరలో మధ్యప్రదేశ్లో జరగనున్న నర్మనానది పుష్కరాలకు, తెలంగాణలో రానున్న ఫిబ్రవరిలో జరగనున్న అతిపెద్ద ఆదివాసీల సమ్మక్క సారలమ్మ జాతరలో సైతం తమ సేవలను అందించనున్నామని వెల్లడించారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని కోరుతూ తాము స్వతహాగా తయారు చేసిన గుడ్డ సంచులను జాతర్లలో ,పుష్కరాలలో, పండగ పర్వ దినాలలో ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ సహకారంతో తాము అనేక నదుల జలాల పరిశుభ్రతకు పాటు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వ సహకారంతో కూడా రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను కొన సాగిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ అవార్డ్స్ జాతీయ అధ్యక్షులు వివి మహేశ్వరరావు, డైరెక్టర్లు రఘుప్రియ, రేలంగి నాగశ్రీ, కే వాణి , మహిళా అధ్యక్షులు మంజుష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని పత్తర్ గట్టి డివిజన్ లోని తలాబ్ కట్టాలో స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ చేతుల మీదుగా నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. అలాగే డివిజన్లో పర్యటిస్తూ డివిజన్ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో కానీ నియోజకవర్గంలో కానీ ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సోయల్ క్వాద్రి ఎంఐఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రామరాజ్య స్థాపన కోసం నరేంద్ర మోడీ కృషి

### బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ హనుమాన్ దేవాలయంలో డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం దేశంలో ఒక యజ్ఞం లాగా జరుగుతుంది అన్నారు. ప్రజలందరూ భాగస్వామ్యం కావడం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని పంపినట్టుగా ఉన్నది అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మన ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు అన్నారు. స్వచ్ఛమైన వాతావరణంలో స్వచ్ఛమైన మనుసుకలిగిన రాముని ప్రతిజ్ఞ జరగడం కోసం ఆలయాలను శుద్ధి చేసుకొని, పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని మోడీ గారు ఇచ్చిన ఒక్క పిలువుతో ప్రజలందరూ పాటించడం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు. స్వచ్ఛ ప్రభుత్వన్ని నడువుతూ దేశంలో రామరాజ్యం స్థాపించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు అని అన్నారు. అందుకోసం మనమంతా మద్దతుగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, మహిళ మోర్చ నాయకురాలు స్రవంతి, నాయకులు నర్సింహ రెడ్డి, రమేష్, రాజు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాముల వారి దేవాలయం శుభ్రపరచిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అయోధ్యలో ఈనెల 22న జరగబోయే శ్రీ రామాలయం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నరేంద్ర మోడీ పిలువు మేరకు స్వచ్ఛ తీర్త్ పిలువు మేరకు మూసారాం భాగ్ డివిజన్ లోని సలింనగర్ లో గణేష్ దవాలయం మరియు రామాలయం లో సానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి బిజెపి నాయకులు,రామ భక్తులతో కలిసి ఆలయాలను శుభ్రపరచడం జరిగింది.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా... రవీందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐ జె యు )మేడ్చల్ జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి బాలబోయిన విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుంచి తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిల నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇక మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలకు పలువురు పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃఅశోక్నగర్ కల్చరల్ వెల్ఫేర్అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి జి.కిషన్రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు.దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం జరుగుతుందని, జైశ్రీరాం నినాదంతో దేశమంతా మారుమ్రోగుతుందన్నారు. ఎంతో చారిత్రిక, రాజకీయ నేపథ్యం ఉన్న అశోక్నగర్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం శుభపరిణామమని, అశోక్నగర్ కల్చరల్ వెల్ఫేర్అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సేవలను కిషన్రెడ్డి కొనియాడారు.రాజ్యసభసభ్యుడు డా.కే.లక్ష్మణ్ ,గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్కుమార్,బీజేపీ నేత పూసరాజు, అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మూర్తి, ప్రతినిధులు ;పద్మావతి,రమేశ్,నాగలక్ష్మి ,కృష్ణవేణి,కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు. 1959లో అశోక్నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రారంభమైంది.డిఎంసీ తిప్పర్తి యాదయ్య, ఆర్డీం సూర్యప్రకాశ్, హిమాయత్నగర్ ఎమ్మార్వో సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవానికి విచ్చేసిన విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ద్వితీయ పుత్రిక గౌరీశ్వరి మహేష్ల కుమారుడి నామ కరణ మహోత్సవం ఎన్బిఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కుల సంఘాల నాయకులు విశ్వబ్రాహ్మణ సీనియర్ నాయకుడు పులిగిల్ల రంగాచారి, బిసి చైర్మన్ కుందారం గణేష్చారి, బిజెపి విశ్వకర్మ సెల్ రాష్ట్ర కన్వీనర్ పూసాల బ్రహ్మచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు, కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారి ప్రహ్లాద్ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అఖిల భార విశ్వకర్మ మహాసభ గౌరవ అధ్యక్షులు తల్లోజు చెన్నయ్యచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మచారి, జనగాం జిల్లా అధ్యక్షులు తిగోజు నర్సింహ్మచారి, ఐక్య సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎర్రోజు రవి, సైదాబాద్ మండల అధ్యక్షులు వీరేశం, రాష్ట్ర కోశాధికారి అవాంచ మురళి, అధికార ప్రతినిధి పడాల సతీష్చారి, లీగల్ గంగాభవాని, లక్ష్మణ్చారి, వంకర్ తదిత విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మూసా పేట పంచశీల స్కూల్ లో ఉపాధ్యాయులకు అయోధ్య రామయ్య అక్షింతలు శ్రీ రామ భక్తులు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ లు అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22 న అయోధ్య బాల రామయ్య విగ్రహం ప్రతిష్ఠ అనంతరం ఇంట్లోనే పూజ చేసి అక్షింతలు గా నెత్తీన చల్లుకోవాలి అని, సాయంత్రం ఇంట్లో 5 దీపాలు వెలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పంచశీల శ్రీనివాస్, వైస్ చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.కూకట్పల్లి, మేజర్ న్యూస్:

## శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో 9 రోజుల అఖండ దీపారాధన

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅయోధ్యలో జరిగే రామ మందిర ప్రతిష్ట సందర్భంగా వనస్థలిపురం ఫేజ్–1లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో 9 రోజుల అఖండ దీపారాధన కార్యక్ర మాలు జరుగుతున్నాయి. ఈనెల 14వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10గంటల వరకు అఖండ దీపారాధన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కాలనీల వాసులు, భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. దీపారాధన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు.

### వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టులాంటి

# జీవో 142 వెంటనే రద్దు చేయాలి

### వైద్య ఆరోగ్యశాఖ యూనియన్లు, అసోసియేషన్స్ డిమాండ్






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టు లాంటి జీవో 142 వెంటనే రద్దు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని యూనియన్లు,క్యాడర్ ,అసోసియేషన్స్ ఏకతాటి పైకి వచ్చి గత ప్రభుత్వం పైకి ఒత్తిడి తీసుకువచ్చి తాత్కాలికంగా ఆపివేయడం జరిగిందని తెలిపింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని కోఠి లో ఉన్న, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సమక్షంలో.. ఆ కార్యాలయంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్లు, ముక్తకంఠంతో 142 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ,యూనియన్లు అసోసియేషన్లు తెలిపిన నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ 142 జీవో రద్దు చేయని యెడల వైద్య ఆరోగ్యశాఖ లోని మొత్తం ఉద్యోగుల అభిప్రాయం మేరకు యూనియన్లు,అసోసియేషన్లు కలిసి ఫిబ్రవరి 4 వరకు చూసి, 5వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమం చేపడతాం అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరులను హేతుబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం విడుదల చేసిన, జీవో ఎం.ఎస్ నెంబర్ 142 లోప భూ ఇష్టంగా ఉందని 142 జీవో రద్దు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఈ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ మధ్యలో కొంతమంది అధికారులు మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, నూతనంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ఈ జీవోను అన్ని సంఘాలతో.. ఈనెల 20వ తేదీన చర్చించిన తర్వాత తదుపరి గవర్నమెంట్ కు విన్నవిస్తామని వ్రాతపూర్వకముగా ఇవ్వడం జరిగిందన్నారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసంచేయాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపార మైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయి లో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని, సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4318 పోస్టులను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. దీన్ని వెంటనే రద్దు చేయాలని 142 జీవో రద్దు పోరాట కమిటీ పేర్కొంది. హేతుబద్ధీకరణ అంటే వైద్య ఆరోగ్య శాఖ కనీసం 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తారని అనుకుంటున్నాం. కానీ రాబోవు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 142 జీవో ద్వారా సివిల్ సర్జన్ స్పెషలిస్టులు ,రాష్ట్ర ఉన్నతాధికారి తనకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లను సీనియార్టీతో సంబంధం లేకుండా, జిల్లాలకు డిఎంహెచ్ఓ లుగా, ఏడిపియె హెచ్ఓ గా నియమించడం సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకమని,డిప్యూటీ డిఎం, డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులను, టిబి సానిటోరియం ,రాష్ట్ర స్థాయి శిక్షణా కేంద్రాలు తదితర శాఖలను ఎత్తివేయడాన్ని ఖండించారు. కొన్ని పోస్టులను అవసరం లేదని రద్దు చేయడం అప్రజాస్వామిక అన్నారు. అందరూ పని చేస్తేనే నేడు దేశంలో తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో మూడో స్థానం లో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ జీఓ ద్వారా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం పటిష్ట పరిచేందుకు కొత్తగా జాయింట్ డెరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్,పరిపాలన అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్, తదితర పోస్టులు సృష్టించిన పాత డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పోస్టు ను క్రియేట్ చేయలేక పోవడము లోని చిదంబర రహస్యం ఏమిటో తెలియడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా నూతన జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాత్రం నూతన పోస్టులు క్రియేట్ చేయక పోవడంతో పాటు ఉన్న పారా మెడికల్ సిబ్బంది పోస్టులను ఎత్తివేయడం, సిహెచ్ వోలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణ లోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. 142 జీవో లో పేర్కొన్న అనెక్సర్స్ 4,8 ఆదారంగా పనిలో లేని ఇన్స్టిట్యూట్స్ పేరు తో రద్దు చేస్తున్నవి 123 ( పిపి యూనిట్స్)ఇది ఎంత హాస్యాస్పదమైనదంటే... టీవీవీపీ హాస్పిటల్స్ కు అనుబంధంగా ఉంటూ పుట్టిన పిల్లలకు ప్రతి రోజు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. హెల్త్ అసిస్టెంట్స్, సూపర్వైజర్ సిబ్బంది, మిగతా సిబ్బంది కనీసం 10 మంది పనిచేసే పిపి యూనిట్ ఏవిధంగా నాన్ ఫంక్షనింగ్ యూనిట్ అనేది తయారు చేసిన మహానుభావునికి తెలియాలి. 123 ఇన్స్టిట్యూట్ ను రద్దు చేయడంతో,ఈ డిపార్ట్మెంట్ కోల్పోతున్న ఉద్యోగాలు 4318 వీటిలో ముఖ్యమైనవి. ఆఫీస్ సబార్డినేట్స్ 702 ,ఎమ్మెన్వోలు -227, ఎస్ఎన్ఓ లు -56 హెల్త్ అసిస్టెంట్ మెల్స్ -447 ,తోటి, కామాటి, క్లీనర్ , వాచ్మెన్ మొదలైన నాల్గవ తరగతి పోస్ట్ లు దాదాపుగా మరో 300 పైచిలుకు పోతున్నాయి. ఇక ఆరోగ్య కేంద్రాల్లో హౌస్ కీపింగ్ లాంటివి భవిష్యత్తులో కనుమరుగు అవుతున్నాయన్నారు. ఏపిఎమ్ఓ 298 , డిపిఎమ్ఓ 69, డ్రైవర్లు 195. ఇలా అనేక క్యాడర్ లు కనుమరుగై పోతాయి. అనెక్సర్ 4 -ఏ ప్రకారం 636 పిహెచ్సీ లు అన్నింటి లో స్టాఫ్ ఒకే విధంగా ఉండాలని ప్రయత్నం చేశారు. కానీ ఎక్కడకూడా సమాన నిష్పత్తిలో ఉన్న దాఖలాలు కనిపించడం లేదు, జిల్లాల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వివిధ క్యాడర్లను విభజించినప్పుడు ఒక్కో జిల్లాకు ఒక్కో క్యాడర్ ను విభజిస్తూ ఇష్ట రాజ్యంగా విభజించారని వారు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూర్పులో అటెండర్ / స్లీపర్, పోస్ట్ లేదు.సీనియర్ అసిస్టెంట్ /జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ లేదు. అంటే మెడికల్ ఆఫీసర్ కు డ్రాయింగ్ పవర్స్ లేదని చెప్పకనే చెబుతున్నారు. 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకి నైట్ వాచ్ మెన్ పోస్ట్ చూపించలేదు. రాత్ర వేళ లో మహిళా ఉద్యోగులను పని చేయమని చెప్పి సెక్యూరిటీ విషయం చూసుకోకపోవడం దురదృష్టకరం. కానీ కొంతమంది పాత ఉన్నతాధికారులు అత్యుత్సాహంతో ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయించడానికి దొడ్డివారిన ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, సీఐటీయూ నుండి యాద నాయక్, టిఆర్ఎస్ కెవి నుండి రాబట్టు బూస్, హెచ్ వన్ యూనియన్ నుండి సాయి రెడ్డి, మాస్ మీడియా ఆఫీసర్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, కిరణ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ ఓ అసోసి నుండి నెహ్రూ చందు,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్లను సంఘం నుండి కలిముద్దీన్, శ్రీనివాస్, డాక్టర్ల అసోసియేషన్ నుండి వినోద్, లక్ష్మణ్, జయశ్రీ ఫార్మసీ అసోసియేషన్ నుండి సుదర్శన్ గౌడ్, ప్రసాద్, డీపీఎం అసోసియేషన్ నుండి దేవ్ సింగ్, ఏఎన్ఎం హెచ్.పీ అసోసియేషన్ నుండి రామలక్ష్మి, అనసూయ, రామేశ్వరి మహేల, వేణుగోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

కాప్రా,మేజర్న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలోని జోసెఫ్ కాలనీ నుంచి నేతాజీ నగర్ వరకు 450 మీటర్ల మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు ఈ సంధర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టామని,స్థానికులు రోడ్డు పూర్తి అయ్యే వరకు జీహెచ్ఎంసి సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కాలనీ వాసులు,జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు



## ఆకట్టుకుంటున్న ఎన్కోర్-ఆల్కమ్ ఉత్పత్తులు

### అదానీ, రిలయన్స్ ప్రతినిధుల సందర్శన..



హైదరాబాద్: మేజర్ న్యూస్; హైదరాబాద్లోని హైటెక్స్ వేదికగా ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్ లో ఎన్కోర్-ఆల్కమ్ ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నాయి. అదానీ పోర్ట్స్, లాజిస్టిక్స్ కార్పొరేట్ అఫైర్స్ ఏపీ, తెలంగాణ హెడ్ పి.అంజి రెడ్డి, రిలయన్స్ కార్పొరేట్ అఫైర్స్ ప్రతినిధి రవినాథ్ రెడ్డి శనివారం కంపెనీ స్టాల్ సందర్శించారు. ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి, ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్, ఎన్కోర్ డైరెక్టర్లు అవుతు పవన్ కుమార్ రెడ్డి, శ్రీ హర్షను ఈ సందర్భంగా వారు అభినందించారు. స్టాల్ లో 1.8 టన్నుల బరువున్న 18 అడుగుల ఎత్తున విండోను ప్రదర్శిస్తున్నామని ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. కంపెనీ తయారు చేస్తున్న విభిన్న, వినూత్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరాయని చెప్పారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### చాక్లెట్ స్కూల్ 10వ వార్షికోత్సవం సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్న్యూస్ : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఎర్ర లలిత గార్డెన్ కాప్రా లో జరిగిన చాక్లెట్ స్కూల్ 10 వ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ గౌడ్,శ్రీకాంత్ , స్కూల్ ప్రిన్సిపాల్ మౌనిక , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పరిపాలనను తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజల వద్దకే ప్రజా పాలన కాంగ్రెస్ అందిస్తుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో మైనారిటీ కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు జలీల్ ఖాన్, అబ్దుల్ గఫార్, సయ్యద్ షఫీ, ఎండి కమారుద్దీన్, ఎండి అజీమ్, ఎండి నాసిర్, ఎండి సల్మాన్, సబా బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

# మై సిటీ మై హెరిటేజ్ వాక్ ఇన్ హైదరాబాద్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :ఇండోగోరిచ్, ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ హైదరాబాద్ లోని కుతుబ్ షాహీలో తమ ఐదో హెరిటేజ్ వాక్ ను నిర్వహించాయి. మై సిటీ మై హెరిటేజ్' వాక్ పేరుతో మన దేశంలో వారసత్వం,సంస్కృతి ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహిం చేందుకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండిగో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీటర్ ఎల్బర్స్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రధాన పర్యాటక కేంద్రంగా కలకాలం నిలిచిపోయే ఆర్కిటెక్చర్ అని అన్నారు. సాంకేతిక పురోగమనాలు,గొప్ప సాంస్కృతిక, సుందరమైన అందాలకు ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఇండిగో హైదరాబాదు 54 దేశీయ,13 అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలుపుతోందన్నారు. తమ ఐదవ హెరిటేజ్ వాక్ ద్వారా కుతుబ్ షాహీ రాజవంశం, హైదరాబాద్ పట్టణం గొప్ప చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఈ మధ్యయుగ మైలురాళ్ల అన్వేషణ, పరిరక్షణకు సహకరించేందుకు తామసంతోషిస్తు న్నామన్నారు .భారత్ లో ఎక్కువగా ఇష్టపడే పర్యాటకాన్ని బలోపేతం చేయడం,హైదరాబాద్ గొప్ప చరిత్రను ,సంస్కృతిని అందరికి చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ రోహిణి భాటియా మాట్లాడుతూ ..ఈసారి హైదరాబాదులో మరో విజయవంతమైన హెరిటేజ్ వాక్ ను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందన్నారు. కుతుబ్ షాహీ కాంప్లెక్స్ హైదరాబాద్ గొప్ప సాంస్కృతిక, ప్రకృతి అందాల ఆకర్షణీయమైన చారిత్రక నేపథ్యానికి ప్రతీక అని అన్నారు.తాము కుతుబ్ షాహీ సమాధులు ,సమానత్వ విగ్రహం గుండా వెళ్లే సమయంలో మన సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించే అవసరాన్ని గుర్తు చేసుకున్నామన్నారు. 'మై సిటీ మై హెరిటేజ్' ప్రచారం భారతదేశ సాంస్కృతిక, చారిత్రక సంపదను పెంపొందించేందుకు ఇంటర్బ్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు.ఈ హెరిటేజ్ వాక్ భారతదేశ నిర్మిత, సహజ వారసత్వాన్ని సంరక్షించడం ,ప్రోత్సహించడం అనే లక్ష్యంతో ముందుకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'మై సిటీ మై హెరిటేజ్' నవంబర్ 2022లో ప్రారంభమైన విషయం తెలిసిందే. భారత్ లోని పది నగరాలలో విభిన్న వారసత్వం, సాంస్కృతిక అంశాలను అన్వేషిస్తూ.. డాక్యుమెంట్ చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా రెండు వందల కంటే ఎక్కువసాంస్కృతిక ఆసక్తికర అంశాలు గుర్తించారు.కల్చరల్ మ్యాపింగ్ కథనాలు,సెల్ఫ్-గైడెడ్ ట్రైల్స్, లిస్టిల్స్, మ్యూజియం మ్యాపింగ్,కల్చరల్ క్యాలెండర్లు , ఫోటోగ్రఫీ మొదలైన వాటితో సహా అభివృద్ధి చేసిన మెటీరియల్ రూపంలో సేకరించారు. ప్రస్తుతం ప్రింట్,డిజిటల్ ఫార్మాట్లలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పరస్పర ఒప్పందాలు చేసుకున్న ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, ఎంఎస్‌టి ఏవియేషన్ సంస్థలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :హైదరబాద్ కి చెందిన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ మరియు ఆస్ట్రియా దేశానికి చెందిన ఎఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ పైలట్ శిక్షణకు సంబంధించి హైదరాబాద్ లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2024 ఎగ్జిబిషన్ లో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా పైలట్ శిక్షణ కోసం ఎఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ మూడు అత్యాధునిక ఏ 320 నియో , బి737 మ్యాక్స్ 2024 ఎయిర్ ఫాక్స్ ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్‌ల ట్రైనింగ్ సర్వీస్ లను ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ కి అందిచనుంది.ఈ ఒప్పందంపై భాగస్వామ్యులైన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, డైరెక్టర్ కౌశిక్ మానేపల్లి మాట్లాడుతూ... ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏ .ఎం.ఎస్.టి సహకారం ద్వారా మెరుగైన పైలట్ శిక్షణను అందిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన అన్నారు. సరికొత్త అనుకరణ సాంకేతికతతో దాని శిక్షణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆర్బిట్ యొక్క మిషన్‌లో ఒక పెద్ద పురోగతిని సూచిస్తుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఇరు సంస్థలు తమ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

# టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

## రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు.. యూబీఐతో టీఎస్ ఆర్టీసీ ఒప్పందం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఐపీఎస్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్(యూఎస్ఎస్ఏ) కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు సంస్థ అందించనుంది. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిసుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని, ఈ ఖాతా



ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని, యూఎస్ఎస్ఏ ఖాతాలో ఉందో.. లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూపే సెలక్ట్ కార్డును తీసుకుని, దానితో లావాదేవీలు చేసుకోవాలని, అప్పుడే రూ.12 లక్షల ప్రమాద బీమాను పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు రవి కుమార్, అర్వింద్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ అరుణ్ కుమార్ తో పాటు టీఎస్‌ఆర్టీసీ హెచ్‌వోడీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలో పోలింగ్ బూత్‌ను పరిశీలించిన డిఎంసి బాలయ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలోగల బూత్ నెం.81,82,83 కేంద్రాలను గోషామహల్ సర్కిల్-14 డి.ఎం.సి. బాలయ్య, సూపర్‌వైజర్ నవీన్,గోపికృష్ణ,స్వప్న,సుజాత బూత్‌స్థాయి లెవల్ అధికారులు పాల్గొని పోలింగ్ బూత్‌లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా డి.ఎం.సి.కి ఇక్కడి సమస్యలను వివరించారు.

## తనికెళ్ళ భరణికి బాపు పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ - సినీ నటుడు తనికెళ్ళ భరణి కి సినీదర్శకుడు చిత్రకారుడు బావు పురస్కారాన్ని త్యాగరాయ గానసభ లో ప్రదానం చేసారు.బాపు 90వ జయంతి ని కళా నిలయం సంస్థ ఏ.సురేందర్ /పుష్పలత నిర్వహించారు.సంక్రాంతిని పురస్కరించుకుని సంక్రాంతి సుందరి శీర్షికన రాగ రంజని అశ్వినీ కులకర్ణి ప్రియాంక దీప్తి శ్రీ లను సత్కరించారు.సుమారు 17మంది చిత్రకారులకు సత్కరించి సర్టిఫికెట్స్ అవార్డులను ప్రదానం చేశారు.జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి బాలల పేర్లను చిత్రాలను నమోదు చేయడం విశేషం.విజయ బాబు ఓలేటి పార్వతీశం తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

## రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రూపొందించిన క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి శంకర్ చేతులమీదుగా క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ప్రత్యేకంగా రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అందుకు రాష్ట్ర మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు. రాములు,రాష్ట్ర సలహాదారులు కోట్ల రామకృష్ణ,రాష్ట్ర కోశాధికారి శివకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

## జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్‌రోస్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్‌న్యూస్ : జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ ని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. అలాగే మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని కాలనీలకు బాక్స్ డ్రెయిన్ మంజూరు చేయాలని కోరారు. చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ, బహ్వాన్ కాలనీ స్టాంమ్ వాటర్ డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాయకులు సాయి జెన్ శేకర్, గంధం నాగేశ్వర్ రావు, నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని, బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల అభిమానంతో భారీ మెజార్టీతో ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వివిధ శుభకార్యాలకు ఆహ్వానించడంతో పాటుగా కాలనీల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులపై ఎమ్మెల్యే కేపీ వివేకానందకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా పూర్తి కాక నిలిచి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

# గురుకుల నోటిఫికేషన్ ఆధారితంగానే అభ్యర్థుల నియామకాలు చేపట్టాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గురుకుల నోటిఫికేషన్ ఆధారితంగానే అభ్యర్థుల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్),గురుకుల అభ్యర్థుల సంయుక్త ఆధ్వర్యంలో మాసాబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ తెలంగాణ గురుకుల నియామక బోర్డ్ ముందు ధర్నా నిర్వహించారు. గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ... 2023సంవత్సరం లో గురుకుల బోర్డు నిర్వహించిన పరీక్షలకు హాజరైన మహిళా అభ్యర్థులను నోటిఫికేషన్ అనుసారం ఎంపిక చేయాలని నోటిఫికేషన్ లో జారీ చేశారని, ఆ విధానం ప్రకారమే రిక్రూట్మెంట్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కొంతమంది నియామక బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గురుకుల అభ్యర్థుల మధ్య తారతమ్య భేదాలు సృష్టించి, పరీక్షలను నిర్వహించినా ఫలితాలు వెల్లడించకుండా కాలయాపన చేసి పరోక్షంగా ఉన్నత న్యాయస్థానంకు తప్పుడు నివేదికలను సమర్పించి నియామకాలను ఆలస్యం చేసిందని వారు ఆరోపిం చారు. ఆ కారణంగానే గురుకుల అభ్యర్థులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సత్వరమే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యర్థుల సమస్యలపై ఉన్నత స్థాయి కమిటీని నియమించి అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తున్న దన్నారు.లేనిపక్షంలో అభ్యర్థుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ధర్నా నిర్వహించిన నేపథ్యంలో నియామక బోర్డ్ అధికారులు నర్సింగ్ రావు, షౌకత్ అలీ ఖాన్ లు వివరణ ఇస్తూ నియమకాలలో జాప్యం జరిగినట్లు గుర్తించామని, అభ్యర్థులకు న్యాయం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐవై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఏ ఐవై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్....గురుకుల అభ్యర్థులు అస్మ, ప్రియాంక,జ్యోష్ణ, జ్యోతి, సుజాత, విజయ, మంగమ్మ,అమృత, కవిత, మమత లతో పాటు 50 మంది పాల్గొన్నారు.

# స్నేహ గీతం



స్నేహ గీతం మ్యూజికల్ ఈవెంట్స్ అధ్యక్షురాలు ఎన్ సరిత ఆధ్వర్యం లో సుమారు 16మంది గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి 12 గంటలపాటు త్యాగరాయ గానసభ లో మధురంగా సాగింది. ఏ.పద్మజ అరుణా రాణి అనంత్ బాలరాజు హనుమంతా చారి ఆనందిని శ తది తరులు పాటలు పాడారు.సరిత పాటలు అలరించాయి.సతీష్ కృష్ణ ప్రిన్స్ కే. ఫని తదితరులు అతిథులుగా హాజరయ్యారు. **–ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సీతారామ కళ్యాణంలో హిందూవులంతా భాగస్వాములవ్వాలి

**● లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవిలత ● సీతారామ మందిరంలో ఘనంగా సీతారామ కళ్యాణం**



చార్మినార్, మేజర్ న్యూస్: అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్ట, కేశవ గిరి వద్ద నున్న సీతారం మందిరంలో సీతారాం కళ్యాణం నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 22న అయోధ్యలో జరుగబోయే రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇది 500 సంవత్సరములకు పైగా హైందవులు జరిపిన పోరాటం, నిరీక్షణ ఫలితంగా భారతదేశ చరిత్రలో జరుగుతున్న ఇంతటి మహత్తర కార్యాన్ని పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్ట, కేశవ గిరి వద్ద నున్న సీతారాం మందిర ఆవరణలో సీతారాం కళ్యాణం నిర్వహించారు. లతామా ఫౌండేషన్ చైర్మన్, ఈ కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత కొంపెల్ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి సీతా రాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో చంద్రయాణగుట్టా ఏసీపీ మనోజ్ కుమార్, చార్మినార్ ఏసీపీ రుద్ర భాస్కర్ తోపాటు చాంద్రాయణ గుట్ట సర్కిల్ ఇన్స్ పెక్టర్, ఇతర సిబ్బంది ఊరేగింపును దిగ్విజయంగా కొనసాగేందుకు పూర్తి సహకారం అందించారు. అనంతరం స్థానికంగా నివాసం ఉండే కృష్ణ మాణిక్య, కవి మహేందర్ రాజ్ శిల్ప, పి సుధీర్ పరాంకుశం, చంద్రశేఖర్ అరుణ, మహేష్ స్వప్న, కె శ్రీకాంత్ సారిక, వి శ్రీనివాసులు రాణి, హరీష్ పావని, శ్రీనివాస్ విద్య, కృష్ణ – శ్రవంతి దంపతుల ద్వారా ఘనంగా వేద మంత్రోచ్చరణల మధ్య సీతారామ కళ్యాణ వేడుకలు రెండు గంటల పాటు కొనసాగాయి. స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత మాట్లాడుతూ ఎన్నో పోరాటాల అనంతరం ఆయోధ్యలో కల సాకారమవుతున్న వేళ దేశ వ్యాప్తంగా వేడుకలు జరుపుకొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ వేడుకలలో భాగంగా హైదరాబాదు పాత నగరంలో హైందవుల మధ్య సీతారామ కళ్యాణం నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవాన్ శ్రీరాముని కృప పాత బస్తీలోని హైందవులందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలలో లతామా ఫౌండేషన్ ద్వారా హైదరాబాదు పార్లమెంటు పరిధిలోని ఆరు ప్రాంతాలలో నిర్వహించబడుతున్న ఈ కళ్యాణాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భగవాన్ రామ్ యొక్క ఆశ్వీరచనాలు పొందాలని పిలుపునిచ్చారు. వివాహ కార్యక్రమానంతరం అయోధ్యలో జరుగుతున్న శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశంలోని ప్రతి దేవాలయాన్ని పరిశుభ్రం చేసేందుకు ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు మాదవి లత నేతృత్వంలో లతామా ఫౌండేషన్ కార్యకర్తలు 500 సంవత్సరముల పురాతనమైన కేశవగిరి హనుమాన్ మందిరం తో శివాలయం, దేవీ మందిరాలను శుభ్ర పరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ ఆవరణలోని చెత్తను శుభ్రంగా తొలగించి పారవేశారు. ఈ కార్యక్రమాలలో లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవిలత కొంపెల్ల స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు ప్రభాకర్ రాజు, రామకృష్ణ, అశోక్ కుమార్, నరేందర్, రవి కుమార్, నవీన్, రాజు, శ్రీకాంత్, సాయి, ప్రశాంత్, రామచందర్, యాదయ్య, కృష్ణమాచారి, యమన్ సింగ్, పవన్ లతో పాటూ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్‌ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072